ఓ మధురిమవే ఎందుకు వచ్చావే నా మనసునిలా ముక్కలు చేసావే

నీ తలపులలో ముల్లే ఎన్నెన్నో గాయం చేసే ఇలా

నీ కలవరమే వెల్లువలా తాకే ఈకలయికలో వేదనలే చూపే

నా ఎదలయలో అలజడులే ఎన్నో ప్రళయం రేపే ఇలా

నీదే కోరి వెళుతున్న తీరం ఇదే నన్నే కమ్ముకుంటున్న శూన్యం ఇదీ

కలలా కలిసి గతమయ్యావే.. జతగా నడిచే కథవయ్యావే.. ||2||

నా ప్రాణం కోరిందే చెలియా చెలియా నిజమే కనదే నీ వైపే అడుగులు వేస్తుందే చెబితే వినదే

ఈ నిమిషాన నా లోకం మారిందని నమ్మాలా నా హృదయాన నీ రూపం మరుగవదే ఏమైనా

కలలా కలిసి గతమయ్యావే.. జతగా నడిచే కథవయ్యావే.. ||2||

www.telugulyrics.org



Contributed By: Narayana Swamy